
## బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

### ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్


మాట్లాడుతున్న బానోత్ హరిప్రియ

బయ్యారం, నవంబర్ 11: బీఆర్ఎస్ తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలంలోని ఇర్సులాపురం సర్పంచ్ వేప రామకృష్ణ, యువజన నాయకుడు జారె బాలకృష్ణ, లకావత్ మహేశ్ శనివారం కామేపల్లిలో ప్రచారంలో ఉన్న హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు . వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేయడంతో పేద ప్రజల స్థితిగతులు మారాయని తెలిపారు. టీఆర్ఎస్‌తోనే రాష్ట్రం బంగారు తెలంగాణ గా మారటం ఖాయమని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, జిల్లా ఆత్మ కమిటీ సభ్యుడు ఏనుగుల ఐలయ్య, నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్, కేస సందీప్, బండమీది సంపత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థికి 20వేల మెజార్టీ తీసుకొస్తా

### ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌గౌడ్, హాజరైన ప్రజలు

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: ఈనె 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌కు 20 వేల మెజార్టీ తీసుకొస్తానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మడత వెంకట్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం సీతారామ థియేటర్ వెనుక ఉన్న ఏక్తా హౌస్‌లో జరిగినఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కనకయ్యకు 13 వేల ఓట్ల మెజార్టీని తీసుకురావడం జరిగిందన్నారు. నాలుగున్నరేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన హరిప్రియ పాలనలో కొంతమంది స్వార్థ నాయకుల వల్ల బీఆర్ఎస్ ప్రచారంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇక పై ఎలాంటి తప్పులు జరుగవని సభాముఖంగా ప్రకటిస్తున్నానన్నారు. ఎంతటి వారైనా పార్టీ నష్టపోయే విధంగా ప్రవర్తిస్తే ఏకీభవించేది లేదన్నారు. తప్పు జరిగితే ఎవరినైనా నిలదీస్తానని, తనకు ప్రజా సమస్యలను తీర్చడమే ప్రధాన కర్తవ్యంగా భావిస్తానన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో రూ.120 కోట్లు తీసుకొచ్చానని, ఎన్నికల్లో పార్టీ గెలిచిన తరువాత రూ.200 కోట్లు తీసుకొచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానన్నారు. జేకే 5 ఓసీ మరో ఐదు నెలల్లో మూతపడుతుందని, అక్కడ ఖాళీగా ఉన్న 150 ఎకరాల స్థలాన్ని మున్సిపాలిటీలో ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం కట్టించి ఇవ్వాలని మంత్రి కేటీఆర్‌ను కోరడం జరిగిందన్నారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ మాట్లాడుతూ అందరికి పెద్దదిక్కుగా ఉన్న వెంకట్‌గౌడ్‌కు ప్రజలందరూ సహకారం అందించాలన్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడికి ప్రజలందరూ సహకారం అందిస్తే పట్టణం అభివృద్ధి అవుతుందన్నారు. నేడు ప్రజల సమ్మతి, అభిప్రాయంతోనే బీఆర్ఎస్ లోకి చేరామన్నారు. కార్యక్రమంలో రవిశంకర్, రాజేశ్, కోటగిరి రాజు, కోడి రాజేందర్, కమల్‌కోరి, మామిడి శివ, స్వామినాయక్, దండు సారయ్య, మేకల నాగేశ్, బొల్లిరాజు, గుండంపల్లి సతీశ్, బండి సతీశ్, బాబా, నరేశ్, మునాఫ్ పాల్గొన్నారు.

# తీరనున్న కరెంటు గోస

- రూ.2.28 కోట్లతో కొత్త సబ్‌స్టేషన్లు
- పోలారం, మర్రిగూడేనికి తీరనున్న కరెంట్ కష్టాలు
- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ కృషితో నిరంతర విద్యుత్


నిర్మాణమవుతున్న సబ్‌స్టేషన్

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: ఆ రెండు గ్రామాలు 40 సంవత్సరాలుగా కరెంటు కష్టాలను చూశాయి.. ఒక్క పంట పండించుకోవాలంటే అన్నదాత నానా యాతన పడుతూ పంటలు పండించేవాడు. ఆ గ్రామాల్లో పెళ్లిళ్లు, శుభకార్యాలు జరగాలంటే కత్తి మీద సాము లాంటిదే.. గ్రామాభివృద్ధి కుంటుపడి గ్రామస్తులు ఇతర గ్రామాలకు వెళ్లి కూలీ పనులు చేసుకునే వారు.. కానీ తాను ఒకటి తలిస్తే విధి ఒకటి తలచింది.. స్వరాష్ట్రం వచ్చింది.. సీఎం కేసీఆర్ గ్రామాలకు సకల సదుపాయాలపై దృష్టిపెట్టారు.. ప్రస్తుతం ఆ రెండు గ్రామాలకు మహర్ధశ పట్టనుంది..

ఇల్లెందు మండలంలోని కొమరారం గ్రామంలో పోలారం, మర్రి గూడెం గ్రామాలు కలిసి ఉండేవి. 40 సంవత్సరాలుగా ఈ రెండు గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రజలు కరెంటు కష్టాలు ఎదుర్కొన్నారు. పంట సాగుకు మోటార్లు బిగుంచుకుంటే కరెంటు లేక పంటలు పండించుకునేందుకు అవస్థలు పడేవారు. వేసిన ఒక్క పంటైనా పండకపోవడంతో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోయారు. రాత్రి , పగలు తేడా లేకుండా ఇష్టమొచ్చినప్పుడు దశాబ్దాలుగా కరెంటు కష్టాలను అనుభవించారు. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక మదనపడ్డారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ వెనుకబాటుతనానికి గురైన పల్లెలపై దృష్టిసారించారు. సకల సదుపాయాలతో పాటు సౌకర్యాలు సమకూరే విధంగా ఎమ్మెల్యేలకు నిధులు మంజూరు చేశారు. దీంతో కొమరారం గ్రామంలో ఉన్న పోలారం, మర్రి గూడెం గ్రామ పంచాయతీలకు కూడా కరెంటు కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. రెండు గ్రామాల ప్రజలు తమకు ప్రత్యేక సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే కరెంటు కోతలుండవని, పంటలు బాగా పండుతాయని ఇల్లెందు ఎమ్మె ల్యే హరిప్రియానాయక్‌కు దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే ప్రజాసమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2.28 కోట్లు నిధులను మంజూరు చేశారు. గత ఆగస్టులో నూతన సబ్‌స్టేషన్ నిర్మా ణ పనులు ప్రారంభంకావడంతో మరో రెండు నెలల్లో సబ్‌స్టేషన్ సేవలు రెండు గ్రామాల ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. పోలారం గ్రామ పంచాయతీలో 4,500కుటుంబాలు నివాసముండగా, మర్రి గూడెంలో 3,500 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఈ రెండు గ్రామాలకు నూతన సబ్‌స్టేషన్ నుంచి నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానున్నాయి. అదే కాక రెండు గ్రామాల్లో అన్నదాతలు పంటలు పండించుకునేందుకు సుమారు 1200 బోర్లు ఉన్నాయి. త్వరలో నూతన సబ్‌స్టేషన్ నిర్మా ణం పనులు పూర్తయి అందుబాటులోకి కరెంటు వస్తే మూ డు పంటలు పండించుకునే అవకాశం ఉంది. వలస కూలీలుగా ఇతర గ్రామాలకు వెళ్ళకుండా సొంత గ్రామంలోనే వ్యవసాయం చేసుకోవచ్చని రైతన్నలు సంతోషపడుతున్నారు.

### ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చా



పోలారంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయిస్తానని ఆ గ్రామ ప్రజలకు వాగ్దానం చేశా. సబ్‌స్టేషన్ ఏర్పాటు అవసరం గురించి సీఎం కేసీఆర్‌కు వివరించాను. ప్రజల కరెంటు కష్టాలు తెలుసుకున్న సీఎం కేసీఆర్ నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2.28 కోట్లను మంజూరు చేశారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో పనిచేశారు. ప్రజల సమస్యలను ఎన్నడూ పట్టించుకోలేదు. గ్రామాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించలేదు. నేడు సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో పోలారం, మర్రిగూడెం గ్రామాల ప్రజల కల సాకారమైంది. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం.

**- బానోత్ హరిప్రియానాయక్, ఎమ్మెల్యే, ఇల్లెందు**

### సీఎం కేసీఆర్ దేవుడై వరమిచ్చాడు



సీఎం కేసీఆర్ మాకు దేవుడి లాంటి వారు. మా కష్టాలను గుర్తించి నూతన సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు చేశారు. గ తంలో కొమరారం సబ్‌స్టేషన్‌పై ఆధారపడి జీవించేవాళ్లం. ప్రతీ రోజు కరెంటు రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో కుటుంబ సమేతంగా అవస్థలు పడ్డాం. వేసవికాలంలో ఉక్కపోతను ఎదుర్కొ న్నాం. ఆరుబయట నిద్రించేవాళ్లం. వస్తూపోతున్న కరెంటుతో ఇంట్లో ఉన్న సామగ్రి కాలిపోయేవి. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణంతో మాకు ఎలాంటి బాధలు ఉండవు.

**ధారావత్ దేవ, భద్రుతండాం, పోలారం పంచాయతీ, ఇల్లెందు రూరల్.**

### వ్యవసాయం పండుగలా మారింది



గతంలో కొమరారం నుంచి వచ్చే కరెంటుతో ఒక్క పంట పండించుకోవడానికి నరకయాతన పడేవాళ్లం. అధిక విద్యుత్ లోడ్‌తో వ్యవసాయ మోటార్లు కాలిపోయేవి. కోతలతో పంటలకు నీళ్లు లేక పంటలు పండించుకునేందుకు అవకాశం లేకపోయేది. నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో మూడు పంటలు పండించుకునేందుకు సదావకాశం వచ్చింది. పండుగలా పంటలు పండించుకుంటాం. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ కృషితో 40 సంవత్సరాల కష్టాలు తీరాయి.

**బానోత్ కిషన్, బొంబాయితండా గ్రామం, పోలారం పంచాయతీ, ఇల్లెందు రూరల్**

### అదృష్టం వరించింది



పోలారం, మర్రిగూడెం గ్రామాల్లో నివాసముంటున్న ప్రజలకు అదృష్టం వరించింది. ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం తో గ్రామాల్లో విద్యుత్తు వెలుగులు విరజిమ్మనున్నాయి. రెం డు పంచాయతీలు కలిపి 8వేల కుటుంబాలకు కరెంటు సరఫరా అందనుంది. మేము ఎమ్మెల్యే హరిప్రియను కలి సి మా గోడు వినిపించాం. త్వరలోనే నూతన సబ్‌స్టేషన్ మం జూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియకు కృతజ్ఞతలు.

**బాదావత్ రమేశ్, భద్రుతండా గ్రామం, పోలారం పంచాయతీ, ఇల్లెందు రూరల్**

## నేడు మండలంలో బానోత్ హరిప్రియ ప్రచారం

టేకులపల్లి, నవంబర్ 11: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ మండలంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత రామచంద్రుడిపేట గ్రామంలో ఉదయం 7.30 గంటలకు ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బోడు, మొక్కంపాడు, ఎర్రయిగూడెం, పెట్రాంచెలక, బద్దుతండా, కుంటల్ల, చుక్కలబోడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

## తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు మోదీకి లేదు

ఇల్లెందు, నవంబర్ 11: ఎస్సీ వర్గీకరణ చేస్తానని 10 సంవత్సరాలుగా మోసం చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి తెలంగాణలో అడుగు పెట్టే నైతిక హక్కులేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యాం మాదిగ అన్నారు. శనివారం ఇల్లెందులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మోదీ మోసం చేశాడన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమంలో ఇప్పటికే అనేక మంది అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో రెండు సార్లు తీర్మాణం చేసి కేంద్రానికి పంపినా స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రధానిని కలిసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో మాదిగల ఓట్లు కోసం వస్తున్నాడన్నారు. బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల ఫొటోగ్రాఫర్స్ యూనియన్‌ను ఎన్నుకున్నారు. శనివారం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలోని ఆల్‌మైటీ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికలు జరిగాయి. మూడు మండలాల్లో 136 మంది సభ్యులకు గాను 121 ఓట్లు నమోదయ్యాయి. మూడు మండలాల అధ్యక్షుడిగా మారుతీ ప్రకాశ్ష్, ఉపాధ్యక్షులుగా శేఖర్, సునీల్, ప్రధాన కార్యదర్శిగా రమణ, కోశాధికారిగా సతీశ్‌ను ఎన్నుకున్నారు.